# DSC - 2006

**PREVIOUS PAPER**

## SCHOOL ASSISTANTS – SOCIAL STUDIES

### GENERAL KNOWLEDGE

**1.** మే 2006లో ఇండోనేషియాలో సంభవించిన భూకంప బాధితులకు సహాయ సరఫరాలకు, ఆరోగ్య సహాయాన్ని అందించడానికి భారతదేశం ప్రారంభించిన ఆపరేషన్-

1) ఆపరేషన్ మదద్ 2) ఆపరేషన్ సహకార్ 3) ఆపరేషన్ మర్హమ్ 4) ఆపరేషన్ సహాయ్

**2.** ఉన్నత విద్యా సంస్థల్లో ఇతర వెనకబడిన తరగతు (ఓబీసీ)లకు 27% రిజర్వేషన్‌ను అందించాలనే కేంద్ర ప్రణాళికకు ఆధారమైన రాజ్యాంగ సవరణ-

1) 91 2) 90 3) 92 4) 93

**3.** మే 29, 2006న భారత్, చైనా దేశాల ఏ శాఖామాత్యులు తమ శాఖకు సంబంధించిన మొదటి ఎం.ఒ.యు.ను కుదుర్చుకున్నారు?

1) రక్షణ 2) గృహ 3) ఆర్థిక 4) విదేశీ వ్యవహారాలు

**4.** కిందివాటిలో అతి తక్కువ భ్రమణ కాలం ఉన్న గ్రహం-

1) అంగారకుడు 2) గురుడు 3) శని 4) బుధుడు

**5.** మే, 2006లో జరిగిన ఫిలిప్పైన్స్ ఓపెన్ మహిళల టైటిల్‌ను గెలుచుకున్న హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి-

1) అపర్ణ పోపట్ 2) సైనా నెహ్వాల్ 3) తృప్తి ముర్గుండే 4) సౌమ్య స్వామినాథన్

**6.** 2005 నవంబరు 7 నుంచి 17 మధ్య, పశ్చిమబెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా కలైకుండ్‌లో జరిగిన భారత్ – యుఎస్ సమష్టి వాయు విన్యాసాలు (జాయింట్ ఎయిర్ ఎక్సర్‌సైజస్) -

1) COPE US 2005 2) HOPE US 2005

3) HOPE India 2005 4) COPE India 2005

**7.** యు.ఎస్. అంతరిక్ష కేంద్రం (NASA) 2005లో మార్స్ గ్రహం పైకి పంపిన రోవర్లు

1) స్పిరిట్, ఆపర్చ్యునిటీ 2) ఎక్స్‌ప్లోరల్, ఆపర్చ్యునిటీ 3) ఎక్స్‌ప్లోరల్, డిస్కవరీ 4) స్పిరిట్, డిస్కవరీ

**8.** భూఉపరితలం నుంచి ఉపరితలానికి (Surface to surface) ప్రయోగించగలిగే మిసైల్‌లలో భారతదేశానికి చెందిన అత్యంత శక్తిమంత మిసైల్-

1) నాగ్ 2) అగ్ని – III 3) పృథ్వీ 4) త్రిశూల్

**9.** భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటిష్ సామ్రాజ్యం రెండింటికీ పనిచేసిన గవర్నరు జనరల్-

1) డల్హౌసీ 2) కానింగ్ 3) జాన్ లారెన్స్ 4) ఎల్గిన్

**10.** నాదిర్ షా భారతదేశ దండ యాత్రకు ముందు మొఘల్ రాజ్యంలో అధికార భాష -

1) పర్షియన్ 2) సంస్కృతం 3) హిందీ 4) ఉర్దూ

**11.** ఐక్యరాజ్యసమితి 2006ను ఏ సంవత్సరంగా ప్రకటించింది?

1) యు.ఎన్. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్

2) యు.ఎన్. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ డెసర్ట్స్ అండ్ డెసర్టిఫికేషన్

3) యు.ఎన్. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ డిసేబుల్డ్

4) యు.ఎన్.ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ టూరిజమ్

**12.** 'గుడిపడ్వ' పండగ ఏ రాష్ట్రానికి సంబంధించింది?

1) రాజస్థాన్ 2) మహారాష్ట్ర 3) కర్ణాటక 4) మధ్యప్రదేశ్

**13.** −40 °C ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉండే చలి ప్రదేశాల్లో థర్మామీటర్లలో ఉపయోగించేది-

1) ఆల్కహాల్ 2) బంగారం 3) మెర్క్యురీ 4) నీరు

www.eenadupratibha.net

**14.** రెపోరేటు (Repo Rate) అంటే-

1) జనాభా, కార్మికశక్తి నిష్పత్తి

2) మొత్తం ఎగుమతుల ఆదాయం, రుణాల నిష్పత్తి

3) రిజర్వ్ బ్యాంకు ఇతర వాణిజ్య బ్యాంకుల నుంచి రుణాలను తీసుకునే రేటు

4) రిజర్వ్ బ్యాంకు ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలను అందించే రేటు

**15.** 2005లో 150 సంవత్సరాల ఉత్సవాలను నిర్వహించిన విభాగం-

1) టెలిఫోన్ 2) విద్య 3) పోస్టల్ 4) రైల్వేస్

**16.** 'ప్రైమ్ మినిస్టర్స్ రోజ్‌గార్ యోజన' అనే పథకాన్ని ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రారంభించారు?

1) 9వ 2) 8వ 3) 7వ 4) 10వ

**17.** కోల్‌కత్తాలోని హౌరా బ్రిడ్జిను ఎలా పునఃనామీకరించారు?

1) సుభాష్ చంద్ర సేతు 2) జ్యోతిబసు సేతు 3) రబీంద్ర సేతు 4) బంకించంద్ర సేతు

**18.** మనదేశంలో ఇచ్చే రెండో అత్యుత్తమ శౌర్య బహుమతి 'కీర్తిచక్ర'ను జనవరి 26, 2006న ఎవరికి మరణానంతరం ఇచ్చారు?

1) మేజర్ దీపక్ కుమార్ పడ్డా 2) హవల్దార్ అటోల్‌సింగ్ పవార్

3) సుబేదార్ జగత్ బహదూర్ ఘాలే 4) మేజర్ సల్మాన్ అహ్మద్‌ఖాన్

**19.** మహాత్మాగాంధీని గురించి 'జెనరేషన్స్ టు కమ్, ఇట్ మే బీ, విల్ స్కేర్సిలీ బిలీవ్ దట్ సచ్ ఎ వన్ మాన్ దిస్ ఎవర్ ఇన్ ఫ్లెష్ అండ్ బ్లడ్ వాక్డ్ అపాన్ దిస్ ఎర్త్' అనే కొటేషన్‌ను ఇచ్చినవారెవరు?

1) విన్స్టన్ చర్చిల్ 2) అబ్రహం లింకన్ 3) జాన్ ఎఫ్ కెన్నెడి 4) అల్బర్ట్ ఐన్‌స్టీన్

**20.** ఫిబ్రవరి, 2006లో బెర్లిన్‌లో జరిగిన 56వ బెర్లిన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో అధికార ప్రవేశం పొందిన భారత దేశ చలన చిత్రం-

1) కాల్‌పరుష్ 2) గరమ్ మసాలా 3) బ్లాక్ 4) సర్కార్

**21.** కొంకణ్ రైలు రూటు ఏ రెండు ప్రదేశాలను కలుపుతుంది?

1) గోవా – కొచ్చిన్ 2) రోహ – మంగళూరు 3) అలిబాగ్ – కార్‌వార్ 4) రత్నగిరి – కోజికోడ్

**22.** నీటి కాలుష్యాన్ని ఏ ప్రమాణాల్లో కొలుస్తారు?

1) జీవవాయువు 2) జీవవాయువు బాండ్లు 3) హైడ్రోజన్ బాండ్లు 4) హైడ్రోజన్

**23.** 'టార్జన్' పాత్ర సృష్టికర్త-

1) ఎడ్గర్ రైస్ బరోస్ 2) జార్జెస్ రెమీ 3) లూయిస్ కారోల్ 4) ఇయాన్ ఫ్లెమ్మింగ్

**24.** కిందివాటిలో జన్యులోపం (Genetic disorder) వల్ల సంభవించే వ్యాధి-

1) అల్బీనిజమ్ 2) మంగోలిజమ్ 3) హిమోఫీలియా 4) బొట్యులిజమ్

**25.** ప్రపంచ బ్యాంకు కార్యకలాపాల నిర్వహణను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1986 2) 1976 3) 1946 4) 1956

**26.** కౌటిల్యుడి అర్థశాస్త్రాన్ని ఏ శతాబ్దంలో కనుక్కుని ప్రచురించారు?

1) 18 2) 17 3) 19 4) 20

**27.** బి.ఆర్.అంబేద్కర్ 1956లో 5 లక్షల మంది అనుచరులతో సహా ఏ మతాన్ని స్వీకరించారు?

1) ఇస్లాం 2) జైనం 3) బౌద్ధం 4) క్రైస్తవం

**28.** రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం, 1956నకు ముందు మన రాజ్యాంగం భారతదేశ రాష్ట్రాలు, అధికార పరిధిలోని ప్రదేశాలను ఇచ్చి ఎన్ని భాగాలుగా ఏర్పాటు చేసింది?

1) 5 2) 6 3) 4 4) 3

**29.** 'నీడుంబస్సెరీ' అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది?

1) కోయంబత్తూరు 2) గోవా 3) తిరువనంతపురం 4) కొచ్చిన్

**30.** జర్మనీలో జూన్ – జులై 2006లో జరిగిన ప్రపంచ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ ఏ రెండు దేశాల మధ్య జరిగింది?

1) జర్మనీ – కోస్టారికా 2) కోస్టారికా, పోలాండ్ 3) పోలాండ్, ఈక్వెడార్ 4) జర్మనీ, పోలాండ్

**31.** సార్క్ (SAARC) ను ప్రారంభించడానికి నవంబరు, 1980లో ఏ దేశాధ్యక్షుడు దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకారం కోసం ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు?

1) బంగ్లాదేశ్ 2) శ్రీలంక 3) పాకిస్థాన్ 4) భారత్

**32.** బ్రిటిష్ రచయిత్రి జాడీస్మిత్ తాను రచించిన ఏ కల్పిత కథా పుస్తకానికి, ఆంగ్లంలో మహిళల ఉత్తమ రచనకు ఇచ్చే 'ఆరెంజ్ బహుమతి'ని అందుకున్నారు?

1) బియాండ్ బ్లాక్ 2) ది నైట్ వాచ్ 3) ఆన్ బ్యూటీ 4) ది యాక్సిడెంటల్

**33.** జులై 3, 2005న 2004వ సంవత్సరానికి వివిధ దేశాల స్థూల జాతీయోత్పత్తి ఆధారంగా ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన ప్రపంచ సంపన్నవంతమైన దేశాల (Wealthiest countries) జాబితాలో భారతదేశ స్థానం?

1) 50 2) 70 3) 20 4) 10

**34.** 'క్యాష్' (CASH) అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?

1) జపనీస్ 2) గ్రీకు 3) జర్మన్ 4) చైనీస్

**35.** LCD-

1) లిక్విడ్ కంట్రోల్డ్ డిస్‌ప్లే 2) లిక్విడ్ కంబాట్ డిస్‌ప్లే 3) లిక్విడ్ క్రిస్టల్ డిస్‌ప్లే 4) లిక్విడ్ క్లియర్ డిస్‌ప్లే

**36.** మధుమేహ వ్యాధి చికిత్సలో వాడే 'ఇన్సులిన్ హార్మోన్'ను ఎవరు కనుక్కున్నారు?

1) హిదేకి యుకోవా 2) ఎడ్వర్డ్ జెన్నర్
3) సర్ ఫ్రెడరిక్ గ్రాంట్ బాంటింగ్ 4) సర్ జేమ్స్ యంగ్ సింప్సన్

**37.** ఏ దేశ పార్లమెంటును 'జాతీయ సంగ్సద్' అంటారు?

1) ఇండోనేషియా 2) నేపాల్ 3) శ్రీలంక 4) బంగ్లాదేశ్

**38.** ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం ప్రచురించిన మానవాభివృద్ధి నివేదిక, 2005 ప్రకారం ఏ దేశం వయో పరిమాణం అత్యధికంగా ఉంది?

1) ఆస్ట్రేలియా 2) స్వీడన్ 3) స్విట్జర్లాండ్ 4) జపాన్

**39.** నైరుతి రుతుపవనాలు ఎక్కడ నుంచి ఆరంభమవుతాయి?

1) హిందూ మహాసముద్రం 2) హిమాలయా పర్వతాలు
3) అరేబియా సముద్రం 4) బంగాళాఖాతం

**40.** కోడి గుడ్డులో లేనివి-

1) మాంసకృత్తులు 2) పిండి పదార్థాలు 3) ఖనిజాలు 4) విటమిన్లు

**Q.No. (41 – 80): Educational Psychology Questions**

## CONTENT

**81.** 'గండక్' పథకాన్ని బీహార్‌లోని ఏ ప్రాంతం వద్ద నిర్మించారు?

1) వాల్మీకి నగర్ 2) ముజాఫర్‌పూర్ 3) కిషన్‌గంజ్ 4) హనుమాన్ నగర్

**82.** 1928లో సాండర్స్‌ను భగత్‌సింగ్ చంపడం చరిత్రలో ఏ విధంగా ప్రసిద్ధి కెక్కింది?

1) తీన్‌కథియా పద్ధతి 2) కాకోరి కుట్రకేసు
3) లాహోర్ కుట్ర కేసు 4) జలియన్ వాలాబాగ్ ఉదంతం

**83.** భారత రాజ్యాంగం 'అత్యంత కేంద్రీకృత రాజ్యాంగం' అని అంగీకరించినదెవరు?

1) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
3) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 4) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

**84.** ఆర్థిక పరిస్థితుల కారణంగా సూయజ్ కాలువ వాటాలను ఇంగ్లండ్‌కు అమ్మినవారెవరు?

1) నెల్సన్ 2) తాన్‌ఫిక్ 3) నాజర్ 4) ఇస్మాయిల్ పాషా

**85.** కిందివాటిలో ఏది వ్యాపార నిర్వహణకు సంబంధించనిది?

1) సహకార సంఘం 2) జట్లు 3) ప్రొప్రైటరు విధానం 4) భాగస్వామ్యం

**86.** అక్షరాల రూపకల్పన చేసినవారు-

1) అరేబియన్లు 2) గ్రీకులు 3) ఫెనీషియన్లు 4) భారతీయులు

**87.** భారత ప్రభుత్వం మొదటిసారిగా 'షెడ్యూల్డ్ కులాలు' అనే పదాన్ని ఎప్పుడు ఉపయోగించింది?

1) 1935 2) 1950 3) 1947 4) 1955

**88.** ఇండియన్ అసోసియేషన్ అనే సంస్థను ఎవరు ఏర్పాటు చేశారు?

1) సత్యేన్ బోసు 2) సురేంద్రనాథ్ బెనర్జీ 3) సర్.సి.వి.రామన్ 4) మహేందర్‌లాల్ సర్కార్

**89.** పేరీ, మార్షల్ కంపెనీ ఏ కర్మాగారాన్ని స్థాపించింది?

1) విశ్వేశ్వరయ్య ఇనుము – ఉక్కు కర్మాగారం 2) బొకారో ఉక్కు కర్మాగారం

3) రూర్కెలా ఉక్కు కర్మాగారం 4) భారత ఇనుము – ఉక్కు కర్మాగారం

**90.** కిందివారిలో దాదాభాయ్ నౌరోజీకి మంచి మిత్రుడు-

1) కొలోనెల్ వెడ్జ్–వుడ్ 2) హిండ్‌మన్ 3) రాబర్డ్ పియరీ 4) లాన్స్‌బరి

**91.** సామ్యవాద ఆర్థికవ్యవస్థలో ధరలను ఎవరు నిర్ణయిస్తారు?

1) పెట్టుబడిదారులు 2) వినియోగదారులు 3) ప్రభుత్వం 4) భాగస్వాములు

**92.** 'పానా' అని పిలిచే వెండి నాణేలను ద్రవ్య రూపంగా ఉపయోగించినవారు-

1) మౌర్యులు 2) శాతవాహనులు 3) పల్లవులు 4) గుప్తులు

**93.** 'అలండ్ దీవి' ఏ సముద్రంలో ఉంది?

1) కాస్పియన్ సముద్రం 2) నల్ల సముద్రం 3) మధ్యధరా సముద్రం 4) బాల్టిక్ సముద్రం

**94.** 'కరారా' అని పిలిచే విగ్రహాల తయారీలో ఉపయోగపడే పాలరాయికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన దేశం-

1) ఫ్రాన్స్ 2) జపాన్ 3) ఇటలీ 4) జర్మనీ

**95.** ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో ఏ అక్షాంశాలు, రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది?

1) 12° 30' నుంచి 16° 5' ఉత్తర అక్షాంశాలు, 76° 46' నుంచి 83° 46' తూర్పు రేఖాంశాల మధ్య

2) 12° 37' నుంచి 19° 54' ఉత్తర అక్షాంశాలు, 76° 46' నుంచి 83° 46' తూర్పు రేఖాంశాల మధ్య

3) 10° 30' నుంచి 19° 5' ఉత్తర అక్షాంశాలు, 78° 40' నుంచి 86° 46' తూర్పు రేఖాంశాల మధ్య

4) 11° 37' నుంచి 20° 10' ఉత్తర అక్షాంశాలు, 78° 40' నుంచి 80° 46' తూర్పు రేఖాంశాల మధ్య

**96.** సహకార సమాఖ్యావాద సూత్రాలు వాస్తవంగా అమలు జరిగేతే కిందివాటిలో ఏది పటిష్టమవుతుంది?

1) రాజకీయ పార్టీలు 2) లౌకిక తత్వం 3) ఏకీకృత న్యాయవ్యవస్థ 4) జాతీయ సమైక్యత

**97.** పారిశ్రామిక విప్లవం వల్ల ప్రపంచ కర్మాగారంగా మారిన దేశం-

1) అమెరికా సంయుక్త రాష్ట్రాలు 2) జర్మనీ

3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

**98.** భూమి గ్రహిస్తున్న శక్తిలో పరావర్తనం అవుతున్న శక్తి శాతం-

1) 50% 2) 47% 3) 40% 4) 30%

**99.** గులక రాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలం-

1) భంగర్ 2) బాభర్ 3) కల్లార్ 4) టెరాయి

**100.** 'లాంబెర్డ్', 'బియర్డ్‌మోర్' అనేవి-

1) హిమానీ నదాలు 2) పీఠభూములు 3) పర్వతాలు 4) నదీలోయలు

**101.** భూగ్రహంపై మొదటగా ఉద్భవించిన ప్రాణి-

1) ఫ్లాజిల్లేటా 2) లార్వా 3) ఆల్గే 4) మానవుడు

**102.** సరిహద్దు రహదారుల అభివృద్ధి సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1990 2) 1951 3) 1960 4) 1964

**103.** నాగార్జునకొండ ప్రాంతాల్లో లభించిన ఉత్ఖాతనాలు ఎవరి కాలం నాటి నాగరికతను తెలుసుకోవడానికి తోడ్పడ్డాయి?

1) ఇక్ష్వాకులు 2) ఆర్యులు 3) చైనీయులు 4) ద్రవిడులు

**104.** కిందివాటిలో వేటిని కెటబాటిక్ పవనాలు అంటారు?

1) తడిగాలులు 2) వేడి గాలులు 3) పొడి గాలులు 4) దట్టమైన చలిగాలులు

**105.** కువ్వత్ – ఉల్ – ఇస్లామ్ మసీదును నిర్మించిన బానిస చక్రవర్తి-

1) మహమ్మద్ బిన్ తుగ్లక్ 2) అల్లాఉద్దీన్ ఖిల్జీ 3) ఇల్‌టుట్‌మిష్ 4) కుతుబుద్దీన్ ఐబక్

**106.** మూలధన ధర అని దేన్ని అంటారు?

1) అప్పు తెచ్చుకుని మూలధన సామగ్రి కొన్నప్పుడు చెల్లించే వడ్డీ

2) మూలధనాన్ని వాడుకున్నందుకు చెల్లించే ధర

3) వర్తకాన్ని చేపట్టినందుకు ఇచ్చే బహుమతి

4) వస్తువుల సేవల ఉత్పత్తి కోసం వాడిన మూలధనానికి చెల్లించే ధర

**107.** 'మైక్రోస్కోపిక్ మైనారిటీ' ప్రతినిధిగా జాతీయ కాంగ్రెస్‌పై దాడి చేసిన ఆంగ్లేయ గవర్నర్ జనరల్-

1) లార్డ్ కర్జన్ 2) లార్డ్ డఫ్రిన్ 3) లార్డ్ హేస్టింగ్స్ 4) లార్డ్ డల్హౌసీ

**108.** ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు-

1) S తరంగాలు 2) M తరంగాలు 3) L తరంగాలు 4) P తరంగాలు

**109.** ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతడికి వారసులు లేకపోతే చనిపోయిన వ్యక్తి ఆస్తి మదరసాల నిర్మాణాలకు, మరమ్మత్తు పనులకు వినియోగించాలని నిబంధన జారీచేసిన మొఘలు చక్రవర్తి

1) అక్బరు 2) ఔరంగజేబు 3) జహంగీర్ 4) షాజహాన్

**110.** ఖోండలైట్, చార్నొకైట్ లాంటి పురాతన ద్వీపకల్ప శిలలతో ఏర్పడిన పర్వత శిఖరాలు-

1) పడమటి కనుమలు 2) తూర్పు కనుమలు 3) అనైముడి శిఖరం 4) దొడబెట్ట శిఖరం

**111.** ఉపనిషత్తులను ఎవరు అనువదించారు?

1) బదోని 2) వాసుదేవ సార్వభౌముడు 3) అబుల్ ఫజల్ 4) దారాషుకో

**112.** ఆర్కెనియన్ శిలల్లో లభించే ఖనిజ నిక్షేపాలు-

1) ఇనుము ధాతువు 2) ఆస్‌బెస్టాస్ 3) సున్నపురాయి 4) మాంగనీస్

**113.** శీతోష్ణస్థితి వర్గీకరణలో థార్న్‌థ్వైట్ అనుసరించిన పద్ధతి-

1) వర్షపాత విలువలు 2) వాతావరణంలోని ఆర్ద్రత

3) నెలసరి ఉష్ణోగ్రతలు 4) జలసంతులన భావన

**114.** పన్ను పరిధిలోకి వచ్చేవారి సంఖ్య, పన్నురేటు ఏ సంబంధాన్ని కలిగి ఉంటాయి.

1) ధనాత్మక 2) రుణాత్మక 3) గణాత్మక 4) గుణాత్మక

**115.** పెన్షన్ పొందే హక్కు దీనికి ఉదాహరణ-

1) సామాజిక హక్కు 2) చట్టపరమైన హక్కు 3) నైతిక హక్కు 4) ఆర్థిక హక్కు



www.eenadupratibha.net

**116.** 'చరిత్ర అంటే వర్గ పోరాటానికి చెందిన రికార్డు తప్ప మరేమీ కాదు' అని నిర్ణయించినవారు-
1) లూయీ బ్లాంక్ 2) కారల్ మార్క్స్ 3) సెయింట్ సైమన్ 4) రాబర్ట్ ఓవెన్

**117.** 'జొల్లో వెరీన్' అనే కస్టమ్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసిన దేశం-
1) ఫ్రాన్స్ 2) ఇంగ్లండ్ 3) ప్రష్యా 4) ఇటలీ

**118.** స్వచ్ఛమైన పబ్లిక్ వస్తువు కానిది-
1) నౌకాదళ సైన్యం 2) దేశ రక్షణ దళం 3) వీధి దీపాలు 4) ఉద్యానవనం

**119.** మనదేశంలో మొదటిసారిగా స్థానిక సంస్థలకు ఎప్పుడు ఎన్నికలు జరిగాయి?
1) 1892 2) 1884 3) 1935 4) 1937

**120.** 'ఉష్ణోగ్రతా విలోమనం' ఏ ప్రాంతాల్లో సంభవిస్తుంది?
1) ఇరుకుగా ఉండే పర్వత ప్రాంత లోయలు 2) అటవీ ప్రాంతాలు
3) తీర మైదానాలు 4) వర్షచ్ఛాయ ప్రదేశాలు

**121.** 'జాతిని అవమానించిన దినం'గా నిరసన ప్రదర్శనలు గాంధీజీ జరిపించిన రోజు-
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 మార్చి 14 3) 1919 ఏప్రిల్ 6 4) 1919 మార్చి 8

**122.** మినియేచర్ చిత్ర లేఖనాన్ని ఆదరించిన మొఘలు చక్రవర్తి-
1) షాజహాన్ 2) జహంగీరు 3) హుమాయూన్ 4) అక్బరు

**123.** అపెక్సు బ్యాంకులు అని వేటిని అంటారు?
1) రాష్ట్ర భూఅభివృద్ధి బ్యాంకులు 2) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
3) జిల్లా సహకార బ్యాంకులు 4) రాష్ట్ర సహకార బ్యాంకులు

**124.** నికెల్, ఇనుము ఖనిజాల మిశ్రమంతో ఏర్పడిన పొరను ఏమని పేర్కొంటారు?
1) సియాల్ 2) సుయాస్ 3) నిఫె 4) సిమా

**125.** భారత ప్రతిస్థాపక యోగ్య శక్తి అభివృద్ధి సంస్థను ఎప్పుడు స్థాపించారు?
1) 1975 2) 1987 3) 1985 4) 1991

**126.** 42వ రాజ్యాంగ సవరణ ద్వారా పరిమితి విధించి 44వ రాజ్యాంగ సవరణ ద్వారా తిరిగి కల్పించిన అధికారం
1) న్యాయ సమీక్షాధికారం 2) పునర్విచారణాధికారం
3) ప్రాథమిక విచారణాధికారం 4) న్యాయ సలహా అధికారం

**127.** చైనా ఏ సంధి ప్రకారం లియో-టుంగ్, పోర్ట్ ఆర్థర్, ఫార్మోసాలను జపానుకు ఇవ్వాల్సి వచ్చింది?
1) టియాంట్సియన్ సంధి 2) బ్రెస్ట్‌లిటో విస్కీ సంధి
3) షెమోనోసెకి సంధి 4) కొమ్మిన్‌టర్న్ సంధి

**128.** 'మనదేశం పత్తి పంటలో ప్రపంచానికే నిధి' అని వర్ణించినదెవరు?
1) హ్యుయాన్ త్సాంగ్ 2) నికోలస్ కాంటే 3) మెగస్తనీస్ 4) బెర్నియర్

**129.** కిందివాటిలో మూలధన వ్యయం కానిది-
1) భవనాల నిర్మాణం 2) జాతీయ రహదారుల నిర్మాణం
3) నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం 4) విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం

**130.** భూమి ఒక చిన్న కుటుంబాల సమూహానికి చెంది ఉండే వ్యవస్థే...
1) రైత్వారీ వ్యవస్థ 2) భూస్వామ్య విధానం 3) మహల్వారీ వ్యవస్థ 4) జమిందారీ వ్యవస్థ

**131.** విజయవాడ నుంచి మామిడిపండ్లను 1993 నుంచి ఏ దేశాలకు ఎగుమతి చేయడం ప్రారంభించారు?
1) ఐరోపా 2) ఆస్ట్రేలియా
3) అమెరికా సంయుక్త రాష్ట్రాలు 4) ఆఫ్రికా

**132.** అల్ప సంఖ్యాక వర్గాలవారు తమ భాష, మత సంస్కృతిని పరిరక్షించుకునే హక్కును కల్పించిన అధి నియమం-

1) 24వ 2) 30వ 3) 21వ 4) 29వ

**133.** 'ప్లాయాలు' అనేవి

1) నదులు 2) సరస్సులు 3) ఎడారులు 4) లోయలు

**134.** జపాన్‌లో వ్యవసాయ ఉత్పత్తులకు బదులుగా పారిశ్రామిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఏర్పరడడానికి కారణం ఏమిటి?

1) పర్వత ప్రాంతాలు ఎక్కువ 2) నీటిపారుదల వసతులు లేకపోవడం

3) భూవిస్తీర్ణం తక్కువ 4) జనాభా తక్కువ

**135.** భారత – చైనా యుద్ధ సమయంలో మన దేశానికి ఆయుధాలు సరఫరా చేసిన దేశం-

1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్

3) రష్యా 4) అమెరికా సంయుక్త రాష్ట్రాలు

**136.** ప్రభుత్వోద్యోగులను రాత పరీక్ష ద్వారా ఎన్నుకునే విధానాన్ని అమలుపరిచిన చైనీయులు-

1) సుంగ్ వంశస్థులు 2) మంచూ వంశస్థులు

3) నూయీ వంశస్థులు 4) టాంగ్ వంశస్థులు

**137.** మనదేశంలో శ్రమ విభజనతోపాటు శ్రామికుల విభజన ఉందని పేర్కొన్నదెవరు?

1) కారల్ మార్క్స్ 2) జవహర్‌లాల్ నెహ్రూ

3) మహాత్మాగాంధీ 4) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**138.** దేశ సమైక్యతను కాపాడటానికి, విచ్ఛిన్నకర శక్తులను అణిచివేయడానికి కల్పించింది-

1) ఏక పౌరసత్వం 2) పార్లమెంటరీ వ్యవస్థ

3) స్వతంత్ర న్యాయ వ్యవస్థ 4) సమాఖ్య రాజ్యాంగం

**139.** 'స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ' అని ఏ వ్యవస్థను అంటారు?

1) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ 2) అవ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థ

3) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ 4) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ

**140.** నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించినప్పటి నుంచి ఏ సంస్థలను తగ్గించాలనే ఆలోచనకు ప్రాధాన్యం పెరిగింది?

1) ప్రైవేటురంగ సంస్థలు 2) ప్రభుత్వరంగ సంస్థలు

3) వ్యవస్థీకృత రంగ సంస్థలు 4) మిశ్రమ రంగ సంస్థలు

**141.** 'ప్రతి రోగానికీ ఒక కారణం ఉంటుంది' అనే హేతువాద సత్యాన్ని ప్రతిపాదించినవారు-

1) వాస్పోక్రోటస్ 2) వెసులియస్ 3) వాప్పార్కస్ 4) విలియం హార్వే

**142.** సామ్యవాద స్థాపనకు జరిగిన కృషిలో భాగం కానిది-

1) రాజభరణాల రద్దు 2) బ్యాంకుల జాతీయీకరణ

3) భూ సంస్కరణలు 4) స్వదేశీ సంస్థానాల విలీనం

**143.** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఎవరి అధ్యక్షతన ఏర్పడ్డాయి?

1) పట్టాభి సీతారామయ్య 2) ఎం.నరసింహం 3) ఇందిరా గాంధీ 4) బి.ఆర్.అంబేద్కర్

**144.** అణిచివేత సంస్కృతి – దమన నీతి సంస్కృతికి ప్రాతినిధ్యం వహించిన వ్యవస్థ-

1) రాజకీయ వ్యవస్థ 2) కుల వ్యవస్థ 3) ప్రాంతీయ వ్యవస్థ 4) మత వ్యవస్థ

**145.** రాడికల్ డెమోక్రాటిక్ పార్టీ స్థాపనకు కృషి చేసినవారు-

1) ఎస్.ఎం.జోషి 2) ఎం.ఎన్.రాయ్ 3) జయప్రకాశ్ నారాయణ్ 4) అశోక్ మెహతా

**146.** వారణాసి నుంచి కన్యాకుమారి వరకు ఉన్న 7వ నంబరు జాతీయ రహదారి పొడవు-

1) 4,860 కి.మీ. 2) 2,490 కి.మీ. 3) 2,325 కి.మీ. 4) 12,878 కి.మీ.



www.eenadupratibha.net www.eenadupratibha.net

**147.** అగంతుక నిధిపై ఎవరికి అధికారం ఉంటుంది?

1) రాష్ట్రపతి 2) మంత్రిమండలి 3) పార్లమెంటు 4) ప్రధానమంత్రి

**148.** థర్మల్ ఇన్సులేషన్ కవరింగులకు ఉపయోగించే అలోహ ఖనిజం-

1) గ్రాఫైట్ 2) ఆస్‌బెస్టాస్ 3) అభ్రకం 4) బైరైటిస్

**149.** గ్రీకు సంస్కృతికి నిలయమైన కాన్‌స్టాంట్‌నోపుల్ నగరాన్ని ఆక్రమించిన టర్కీ సుల్తాను-

1) ముస్తఫా కెమల్ పాషా 2) ఆరో మహమ్మద్

3) మొదటి మహమ్మద్ 4) రెండో మహమ్మద్

**150.** కిందివాటిలో భూమి పుత్రుల ఆసక్తులను రక్షించాలనే భావన దేనిలోని అంతర్భాగం?

1) మత తత్వం 2) భాషా తత్వం

3) ప్రాంతీయ తత్వం 4) కుల తత్వం

**151.** ఘనరూపంలో ఉండే భూభాగం కంటే ద్రవరూపంలో ఉండే జల భాగానికి ఉష్ణాన్ని నిల్వచేసే శక్తి ఎంత అధికంగా ఉంటుంది

1) రెండున్నర రెట్లు 2) మూడున్నర రెట్లు 3) నాలుగు రెట్లు 4) రెండు రెట్లు

**152.** రష్యాలో విప్లవ వర్గాలు మార్క్సిస్టు సూత్రాల ప్రాతిపదికన సంస్కరణలు కావాలని చేసిన ఆందోళన ఫలితంగా ఉద్భవించిన వాదం-

1) సామ్యవాదం 2) విధ్వంసవాదం 3) జాతీయతావాదం 4) ఉదారవాదం

**153.** కిందివాటిలో దేన్ని ప్రపంచ సార్డైన్ రాజధానిగా పిలుస్తారు?

1) గ్రాసే 2) లాస్‌ఏంజెల్స్ 3) మాంటెరె 4) సిగ్నల్ – హిల్

**154.** పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1948 2) 1949 3) 1950 4) 1952

**155.** 'విల్‌సన్ మాసిఫ్' అనే పర్వత శిఖరం ఏ ఖండంలో ఉంది?

1) ఐరోపా 2) ఆఫ్రికా 3) ఉత్తర అమెరికా 4) అంటార్కిటికా

**156.** అడాల్ఫ్ హిట్లర్ ఏ తత్వవేత్త బోధనల పట్ల ఆకర్షితుడయ్యాడు?

1) రూసో 2) నైషి 3) జాన్‌లాల్ 4) హెగెల్

**157.** 'సమతౌల్య ప్రాంతీయ అభివృద్ధి' అనే స్పష్టమైన విధానాన్ని భారతదేశం ఏ ప్రణాళికలో అవలంబించింది?

1) మొదటి పంచవర్ష ప్రణాళిక 2) ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక

3) మూడో పంచవర్ష ప్రణాళిక 4) నాలుగో పంచవర్ష ప్రణాళిక

**158.** జిల్లా పరిషత్ సమావేశాలకు ఓటు హక్కు లేకుండా హాజరయ్యేవారు-

1) జిల్లా కలెక్టరు 2) జిల్లా పరిధిలోని లోక్‌సభ సభ్యులు

3) జిల్లా పరిషత్ అధ్యక్షులు 4) ఛైర్మన్

**159.** పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల సాధారణ ధరలు పెరిగి మొత్తం డిమాండ్ పెరగడాన్ని ఏమంటారు?

1) డిమాండ్‌పుల్ ద్రవ్యోల్బణం 2) ద్రవ్యోల్బణం

3) నిర్మాణాత్మక ద్రవ్యోల్బణం 4) కాస్ట్‌పుష్ ద్రవ్యోల్బణం

**160.** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించిన బిల్లులు ప్రవేశపెట్టడానికి ఎవరి అనుమతి కావాలి?

1) పార్లమెంట్ 2) ప్రధానమంత్రి 3) రాష్ట్రపతి 4) లోక్‌సభ సభ్యులు

## METHODOLOGY

**161.** రెండు వరుస పీరియడ్ల పథకంలో మేబిల్.ఐ.సింప్సన్ ప్రకారం 'నియోజిత అధ్యయనం' అనే కార్యకలాపానికి కేటాయించిన కాల వ్యవధి ఎన్ని నిమిషాలు?

1) 35 2) 25 3) 20 4) 30

**162.** 'లోక్ అదాలత్‌లు – న్యాయ పరిష్కారాలు' అనే అంశంపై అవగాహన కోసం ఏ యుక్తి ఉపయోగించడం ఉత్తమమైంది?
1) వర్క్‌షాప్ 2) సందర్శన 3) స్వయం అధ్యయనం 4) సెమినార్

**163.** 'రాజ్‌ఘాట్' అనేది ఏ రకమైన ఆధారం?
1) తృతీయ 2) చతుర్థ 3) ప్రాథమిక 4) ద్వితీయ

**164.** 9వ తరగతి విద్యార్థులకు 'గ్రామీణ స్వపరిపాలనా సంస్థలు' అనే పాఠ్యాంశ బోధనకు ఉత్తమమైన బోధనా పద్ధతి-
1) మూలాధార పద్ధతి 2) ప్రాజెక్టు పద్ధతి
3) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి 4) సమస్యా పద్ధతి

**165.** సమస్యా పరిష్కారంలో సమస్యను నిర్వచించిన తర్వాత చేయాల్సిన పని-
1) సమస్యను విశ్లేషించి సమాచారాన్ని సేకరించడం
2) సమస్యను విశ్లేషించి పరిష్కారం కనుక్కోవడం
3) సమాచారాన్ని సేకరించి సమస్యను విశ్లేషించడం
4) సమాచారాన్ని సేకరించి అన్వయించడం

**166.** 'బ్రౌడి' ప్రకారం బోధనా పద్ధతి అంటే ఏమిటి?
1) విద్యార్థులకు విజ్ఞానాన్ని అందజేయడానికి ఉపాధ్యాయుడు అనుసరించే మార్గం
2) కృత్యాలను తరగతి గదిలో నిర్వహించే విధానం
3) సామాన్యంగా పిలిచే వరస క్రమ చర్యల లాంఛన స్వరూపం
4) అభ్యసన ప్రక్రియను నిర్దేశించడానికి ఉపాధ్యాయుడు అనుసరించే విధానం

**167.** సాంఘిక, ప్రాకృతిక అంశాలను కలిపి పరిసరాల అధ్యయనం ఒకే విషయంగా రూపొందించడానికి తోడ్పడే ఉపగమం-
1) ఏక కేంద్ర ఉపగమం 2) వర్తులాకార ఉపగమం
3) అంశ ఉపగమం 4) సమైక్యతా ఉపగమం

**168.** సాంఘిక అధ్యయనం అమెరికా పాఠశాలల్లో ప్రవేశపెట్టడానికి భూమిక అయిన వాదం ఏది?
1) ప్రాకృతిక వాదం 2) వ్యావహారిక సత్తా వాదం
3) ఆదర్శ వాదం 4) వాస్తవిక వాదం

**169.** 'భారత స్వాతంత్ర్యోద్యమం' అనే పాఠాన్ని బోధించడానికి ఈ కింది చార్టు అనువైంది
1) వ్యవస్థాక్రమ చార్టు 2) కాలరేఖా చార్టు 3) సంబంధాల చార్టు 4) ప్రవాహ చార్టు

**170.** ప్రశ్నించడానికి అవసరమైన 'ఏమిటి, ఎందుకు, ఎప్పుడు, ఎలా, ఎక్కడ, ఎవరు' అనేవి ఆరుమంది సేవకులని పేర్కొన్నవారు
1) జంగీరా 2) డి.డబ్ల్యూ.ఎలెన్ 3) క్లిఫ్ 4) రుడ్యార్డ్ కిప్లింగ్

**171.** 'కుదించిన బోధనా ఉద్యమం' అని దేనికి పేరు?
1) జట్టు బోధన 2) పరిహార బోధన 3) సూక్ష్మ బోధన 4) స్థూల బోధన

**172.** డేవిడ్ వార్విక్ ప్రకారం జట్టు బోధనకు అవసరమైన నాలుగు ఉపగమాల్లో రెండోది-
1) సమవర్తిత విషయాలు
2) విషయ స్వభావంపై ఆధారపడిన ఉపగమం
3) సంచయన క్రమానుగతం
4) ఏకకేంద్ర ఉపగమం

**173.** జూన్‌లో కురిసిన వర్షపాతానికి సంబంధించిన వివరాలను విద్యార్థి ఒక దినపత్రిక నుంచి సేకరించి వాటిని సుదీర్ఘంగా పరిశీలించి యథార్థాలను చెప్పగలగడం అనేది ఏ రకమైన దృక్పథం?
1) ఆగమనాత్మక దృక్పథం 2) నిగమనాత్మక దృక్పథం
3) సంశ్లేషణాత్మక దృక్పథం 4) విశ్లేషణాత్మక దృక్పథం

**174.** ప్రత్యక్ష, పరోక్ష సమాచారం పొందడానికి అవకాశం ఇచ్చే దృక్పథాలు వరుసగా -

1) నిగమన, ఆగమన దృక్పథాలు
2) ఆగమన, నిగమన దృక్పథాలు
3) ఆగమన, విశ్లేషణ దృక్పథాలు
4) నిగమన, సంశ్లేషణ దృక్పథాలు

**175.** ప్రారంభ దశలో అధ్యయనాంశాలన్నీ సంగ్రహరూప చిత్రణగా ఉండే ఉపగమం-

1) వర్తులాకార ఉపగమం
2) అంశ ఉపగమం
3) కాలక్రమ ఉపగమం
4) ఏకకేంద్ర ఉపగమం

**176.** ప్రపంచంలోని ఆయా ఖండాల్లో విస్తరించి ఉన్న వివిధ రకాల పర్వతాలపై అవగాహన కల్పించడానికి ఉత్తమమైన అభ్యసన కృత్యం-

1) ప్రపంచ పటం అవుట్‌లైన్‌లో పర్వతాలను గుర్తింపజేయడం
2) ఉపాధ్యాయుడు ప్రపంచ పటం సహాయంతో వివరించడం
3) విద్యార్థులతో మ్యాప్ పఠనం చేయించడం
4) ఉపాధ్యాయుడు చార్టు ప్రదర్శనతో వివరించడం

**177.** కార్యనిర్వహణ కేంద్రంగా కలిగిన యూనిట్-

1) బోధనా యూనిట్
2) నిర్మాణాత్మక యూనిట్
3) విషయజ్ఞాన యూనిట్
4) వనరుల యూనిట్

**178.** పాఠశాలలోని అభ్యసనంలో విద్యార్థులపై భారం పడటానికి గల కారణాల్లో వర్తులాకార ఉపగమం ఒకటని విశ్లేషించిన కమిటీ-

1) యశ్‌పాల్ కమిటీ
2) చతుర్వేది కమిటీ
3) జనార్దన్ రెడ్డి కమిటీ
4) రామ్మూర్తి కమిటీ

**179.** 'నేటి, రేపటి అవసరాలకు తగిన విద్యాప్రణాళిక నిశ్చితంగా ఉండి సృజనాత్మకమైన విషయాల పట్ల నిశ్చితమైన మొగ్గు చూపాలి' అని నిర్వచించిన విద్యావేత్త-

1) మెక్‌వెల్లా
2) టి.పి.నన్
3) ఎల్స్‌బీ
4) రేమాంట్

**180.** వినియోగ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ-

1) విచక్షణం చేయడం
2) ఉదాహరణలు ఇవ్వడం
3) సాధారణీకరించ గలగడం
4) నమూనాలను తయారుచేయడం

**181.** షాణ్మాసిక పరీక్ష ఏ రకమైన మూల్యాంకనానికి సంబంధించిన సాధనం?

1) పరిహార మూల్యాంకనం
2) సమగ్ర మూల్యాంకనం
3) నిదాన మూల్యాంకనం
4) నిర్మాణాత్మక మూల్యాంకనం

**182.** ప్రపంచ శాంతిని కాపాడటంలో ఐక్యరాజ్యసమితి పాత్రను అభినందించడం అనేది ప్రధానంగా

1) నైపుణ్యానికి సంబంధించింది
2) మానసిక చలనాత్మక రంగానికి సంబంధించింది
3) జ్ఞానాత్మక రంగానికి సంబంధించింది
4) భావావేశ రంగానికి సంబంధించింది

**183.** జాతీయ విద్యా ప్రణాళికలోని పది మౌలిక అంశాల్లో ఒకటి కానిది-

1) నీటి సంరక్షణ
2) చిన్న కుటుంబ భావన
3) పరిసరాల పరిరక్షణ
4) మన రాజ్యాంగ కర్తవ్యాలు

**184.** పాఠ్యక్రమం, విద్యా ప్రణాళికలు వరుసగా

1) సిద్ధాంత, ఆచరణ రూపాలు
2) విషయ, ఆచరణ ప్రధానమైనవి
3) ఆచరణ, సిద్ధాంత రూపాలు
4) సిద్ధాంత, విషయ ప్రధానమైనవి

**185.** 'యోగ్యతను మదింపు చేయడం ద్వారా తీర్పు చెప్పేదే మూల్యాంకనం' అని నిర్వచించినవారు-

1) స్టఫ్‌బీం
2) రెమాంట్
3) స్క్రివన్
4) రాల్ఫ్‌టైలర్

**186.** కిందివాటిలో సరైంది-

1) విద్యార్థులకు కరదీపిక, ఉపాధ్యాయులకు క్రియాదీపిక
2) విద్యార్థులకు క్రియాదీపిక, ఉపాధ్యాయులకు కరదీపిక
3) విద్యార్థులకు క్రియాదీపిక, ఉపాధ్యాయులకు క్రియా దీపిక
4) విద్యార్థులకు కరదీపిక, ఉపాధ్యాయులకు కరదీపిక

**187.** 1) సెం.మీ. = 500 మీ. స్కేలు ఉన్న ఒక గ్రామ పటంలో 2వ సెం.మీ. వద్ద గ్రామ పంచాయతీ, 6వ సెం.మీ. వద్ద పాఠశాల ఉన్నాయి. అయితే గ్రామంలోని గ్రామ పంచాయతీకి పాఠశాలకు మధ్య దూరం ఎంత?

1) $2\frac{1}{2}$ కి.మీ. 2) $1\frac{1}{2}$ కి.మీ. 3) 3 కి.మీ. 4) 2 కి.మీ.

**188.** పటాలు గీసేటప్పుడు 500 – 1000 మీటర్ల ఎత్తున్న ప్రదేశాలను చూపించడానికి ఏ రంగును వాడాలి?

1) లేత ఎరుపు 2) ముదురు పసుపు 3) లేత ఆకుపచ్చ 4) ముదురు ఆకుపచ్చ

**189.** గత అయిదు దశాబ్దాల్లో భారతదేశంలోని అక్షరాస్యతా రేటును చూపించడానికి ఏ రకమైన గ్రాఫ్ అనువైంది?

1) రేఖా గ్రాఫ్ 2) సచిత్ర గ్రాఫ్ 3) వలయ గ్రాఫ్ 4) స్తూపరేఖా గ్రాఫ్

**190.** 'గోల్కొండ కోట'కు మూలాధారం ఏ రకానికి చెందింది?

1) శాసన సంబంధమైంది 2) వాఙ్మయ సంబంధమైంది
3) సాంప్రదాయ సంబంధమైంది 4) పురావస్తు సంబంధమైంది

**191.** 'బిల్లు చట్టముగా మారుట' అనే పాఠ్యాంశాన్ని బోధించడానికి ఉత్తమైన యుక్తి-

1) అనుకరణ పార్లమెంట్ 2) పానెల్ చర్చ 3) సింపోజియం 4) స్వయం అధ్యయనం

**192.** పది జాతీయ మౌలిక విద్యా ప్రణాళికా రంగాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల స్థాయి విద్యా ప్రణాళికలను సంస్కరించి, సవరించిన పాఠ్య పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా ఏ విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో దశలవారీగా ప్రవేశపెట్టింది?

1) 1992-93 2) 1993-94 2) 1995-96 4) 1994-95

**193.** 'దర్శనీయ ప్రదేశాలు' అనే పాఠ్యాంశ బోధనకు ఒక ఉపాధ్యాయుడు వేయి స్థంభాల గుడి, వరంగల్ కోటలను విద్యార్థులకు దర్శింపజేశాడు. అతడు చూపించిన ఈ దర్శనీయ స్థలాలు ఏ రకమైన సామాజిక వనరులకు చెందుతాయి.

1) శాస్త్రీయంగా విలువ ఉన్న వనరులు 2) సాంస్కృతికంగా విలువ ఉన్న వనరులు
3) భౌగోళికంగా విలువ ఉన్న వనరులు 4) చారిత్రకంగా విలువ ఉన్న వనరులు

**194.** 'రోడ్డు చిహ్నాలను అర్థం చేసుకున్న ఒక విద్యార్థి సైకిల్‌పై పాఠశాలకు, ఇతర ప్రదేశాలకు వెళుతున్నప్పుడు వాటిని పాటిస్తూ ఉంటాడు' అనేది ఏ సామర్థ్యానికి సంబంధించింది.

1) ఇతరులకు సహకరించడం 2) చట్టాలను గౌరవించడం
3) సానుభూతి ప్రదర్శించడం 4) దేశభక్తి కలిగి ఉండటం

**195.** ఒక విద్యార్థి బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన తుపాన్‌ను చక్రవాత వర్షానికి ఉదాహరణంగా పేర్కొన్నాడు. ఇందులో సాధించిన లక్ష్యం.

1) అవగాహన 2) నైపుణ్యం 3) జ్ఞానం 4) వినియోగం

**196.** ఒక విద్యార్థి తిరుమల, సింహాచల కొండలపైన ఉష్ణోగ్రతలను పరిశీలించిన తర్వాత, కొండల్లాంటి ఎత్తయిన ప్రదేశాల్లో, సాధారణ భూఉపరితల ప్రాంతాల కంటే, ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని సాధారణీకరణకు వచ్చాడు. ఆ సన్నివేశంలో అతడికి ఉపయోగపడిన దృక్పథం-

1) విశ్లేషణాత్మక దృక్పథం 2) సంశ్లేషణాత్మక దృక్పథం
3) ఆగమనాత్మక దృక్పథం 4) నిగమనాత్మక దృక్పథం

**197.** వ్యాఖ్యానాల సముదాయం మౌఖికంగా లేదా లిఖితంగా ఉండి విభిన్న భావాలు, దృక్పథాలను అందించే చర్చా విధానం-

1) సింపోజియం 2) వర్క్‌షాప్ 3) పానెల్ చర్చ 4) వాగ్వాదం

**198.** లౌకికత్వాన్ని బోధించడానికి ఒక ఉపాధ్యాయుడు ఆ గ్రామంలోని హిందువులు, ముస్లింలతో కలిసి మొహర్రం పండగను జరుపుకున్న సంఘటనను విద్యార్థులతో చర్చించాడు. ఆ సందర్భంలో వినియోగపడిన బోధనా సూత్రం

1) సరళత నుంచి క్లిష్టతకు వెళ్లడం 2) సులభతరమైన వాటి నుంచి క్లిష్టతకు వెళ్లడం
3) తెలిసిన దాని నుంచి తెలియని దానికి వెళ్లడం 4) మొత్తం నుంచి భాగాలకు వెళ్లడం

**199.** జాతీయ విద్యా శిక్షణా పరిశోధనా మండలి గుర్తించిన పాఠ్య గ్రంథంలోని ప్రధాన లోపం

1) ఇంటివద్ద పునఃశ్చరణకు తోడ్పడటం
2) విద్యార్థికి స్వయం బోధనోపకరణంగా ఉపయోగపడటం
3) ఇచ్చిన సమాచారంలో స్పష్టత కొరవడటం
4) కంఠస్థం చేసే సమాచారానికి ప్రాధాన్యం ఇవ్వడం

**200.** సామూహిక ఆలోచన, సమష్టి నిర్ధారణకు సంబంధించిన ప్రక్రియే-

1) వాగ్వాదం
2) చర్చ
3) సంశ్లేషణ
4) విశ్లేషణ

## జవాబులు

1-2; 2-4; 3-1; 4-2; 5-2; 6-4; 7-1; 8-2; 9-2; 10-1; 11-2; 12-2; 13-1; 14-3; 15-3; 16-1; 17-3; 18-?; 19-4; 20-4; 21-2; 22-2; 23-1; 24-4; 25-3; 26-4; 27-3; 28-3; 29-4; 30-1; 31-1; 32-3; 33-4; 34-2; 35-3; 36-3; 37-4; 38-4; 39-1; 40-2. **(41- 80 NIL)**

81-1; 82-3; 83-3; 84-4; 85-2; 86-3; 87-1; 88-2; 89-1; 90-2; 91-3; 92-1; 93-4; 94-3; 95-2; 96-4; 97-3; 98-4; 99-2; 100-1; 101-1; 102-3; 103-1; 104-4; 105-4; 106-4; 107-2; 108-1; 109-2; 110-2; 111-4; 112-1; 113-4; 114-2; 115-1; 116-2; 117-3; 118-4; 119-2; 120-1; 121-3; 122-2; 123-3; 124-3; 125-2; 126-1; 127-3; 128-4; 129-1; 130-3; 131-1; 132-4; 133-2; 134-1; 135-4; 136-4; 137-4; 138-1; 139-3; 140-2; 141-1; 142-4; 143-2; 144-2; 145-2; 146-3; 147-1; 148-2; 149-4; 150-3; 151-1; 152. ? 153-3; 154-1; 155-4; 156-2; 157-3; 158-1; 159-4; 160-3; 161-1; 162-2; 163-3; 164-2; 165-1; 166-3; 167-4; 168-2; 169-2; 170-4; 171-3; 172-1; 173-4; 174-2; 175-4; 176-1; 177-1; 178-1; 179-4; 180-1; 181-2; 182-4; 183-1; 184-3; 185-3; 186-2; 187-4; 188-1; 189-1; 190-4; 191-1; 192-2; 193-4; 194-2; 195-1; 196-3; 197-1; 198-3; 199-4; 200-2.

www.eenadupratibha.net
www.eenadupratibha.net